# అంత్యకాలములో అబద్ధబోధకులు ఎవరు?

నేటి క్రైస్తవ సమాజంలో సత్యమునకు చోటులేదు. సత్యవాక్యమును తెలియజేసినా, వారి ఆచారములను ఖండించు వాక్యములను చెప్పినా, వారి పితృపారంపర్యాచారమునకు విరోధమైన లేఖనములను వివరించినా, వారికి తెలియని వాటిని తెలియచెప్పినా, పరిపూర్ణమైన సత్యమును చెప్పినా, వాటిని తెలుసుకొనకుండా, అర్థం చేసుకొనకుండా, లేఖనములను పరిశోధించకుండవుండే వారి అక్రమమును ఖండించే ఆధారములను పరిశుద్ధ గ్రంధము నుండి చూపిస్తే వారు సత్యమును ఎదిరించలేక వారి తప్పులను కప్పిపుచ్చుకోవాడానికి **అంత్యకాలములో అబద్ధబోధకులు వచ్చారు అని నిందలు వేస్తున్నారు.** నిజముగా అంత్యకాలములో అబద్ధబోధకులు ఎవరో వాక్యం ద్వారా చూస్తే తెలియుచున్నది. అసలు అంత్యకాలం ఎప్పుడు ప్రారంభమైనదో తెలియని క్రైస్తవులు అనేకులు ఉన్నారు.

**అంత్యకాలము అపోస్తులుల కాలము నుండే ప్రారంభమైనది అ॥కార్య: 2:17 "అంత్యకాలముల యందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మను కుమ్మరించెదను** అని వ్రాయబడియున్నది. కాబట్టి అంత్యకాలము ఇప్పటి నుండి కాదు. అది మొదటి శతాబ్ధములో ప్రారంభమైనది. ఆనాటి అపొస్తలుల అనంతరకాలము నుండి వాక్యవ్యతిరేక ఆచారములను (దానియేలు: 7:25) ప్రచారముచేస్తు అవి నిజమైనవని విశ్వాసలోకాన్ని అసత్యంతో బంధించినారు. విశ్వాసలోకంపై అబద్ధ అధికారుల ప్రయోగము మె॥శ॥ 321 సం॥ల నుండే ప్రారంభమైనది. ఈ యొక్క కాలము నుండి అసత్యమును అధికారికంగా ప్రకటించడం జరిగినది. వాటినే నేడు సర్వసత్యముగా ప్రకటిస్తున్నారు. కాని అవి అన్ని పచ్చి అబద్ధములు వాటిని బోధించేవారే అంత్య కాలములో అబద్ధ బోధకులు. అసలు అబద్ధములేమిటో, ఈ అబద్ధ బోధకులెవరో వాక్యధారములతో, చారిత్రక ఆధారములతో పరిశీలిద్దాం.

1. ఆదివారం ఆరాధనను ప్రకటించే ప్రతివాడు అబద్ధబోధకుడే ఎందుకంటే అది వాక్యసంబంధమైనది కాదు 321 సం॥లో కాన్ స్టన్టైన్ రోమన్ పోపు ప్రవేశపెట్టినది. మత్తయి 28:1, మార్కు 16:2,9, లూకా 24:1, యోహాను 20:1, 20:19, అ॥కా॥ 20:7, 1 కొరింథీ 16:2 ఇవి ఆదివారము ఆరాధనను సూచించే వాక్యములుకావు.

2. యెహోవా, యేసుక్రీస్తు నామములను ప్రకటించే ప్రతీవాడు అబద్ధబోధకుడే ఎందుకంటే అవి ఆయన నిజమైన నామములు కావు అవి మనుష్యులు ప్రవేశపెట్టిన అన్య దేవతల పేర్లు. బాష బాషకు మారిపోయే పేర్లు అవి ఆయన చెప్పిన పేర్లు కాదు, ఈ పేర్లతో ఆయన పిలువబడలేదు.కనుక వాటిని బోధించేవారే అంత్యకాలంలో అబద్ధబోధకులు.

3. విశ్రాంతి దినము (శనివారం) యూదుల కొరకే అని బోధించే ప్రతీవాడు అబద్ధ బోధకుడే ఎందుకంటే విశ్రాంతి దినము మనుష్యుల కొరకు అని ఉంది మార్కు: 2:28.

4. పాతనిబంధనగ్రంథం కొట్టివేయబడినదని బోధించే ప్రతీవాడు అబద్ధబోధకుడే ఎందుకంటే అపోస్తలులు అందరు పాత నిబంధన గ్రంథమునే పట్టుకొని బోధించారు. (అ॥కార్య: 7:35, 8:35, 15:15, 17:11, 24:14,15, 26:23, 28:23, రోమా : 9:17,25,29,33,10:13,15,16,18-21.
1 కొరింధి : 9:8,9, ॥ కొరింథి : 6:18, 1 పేతురు : 1:24, 2:6, 3:10).
ఇంకా ఎన్నో వాక్యములు ఉన్నవి.

5. ధర్మశాస్త్రము కొట్టివేయబడినదని బోధించే ప్రతీవాడు అబద్ధబోధకుడే ఎందుకంటే ధర్మశాస్త్రం లేకపోతే పాపము లేదు (రోమా 7:7) పాపములేకపోతే బోధలు, బాప్తీస్మములు అవసరం లేదు. ధర్మశాస్త్రములో కేవలం బలులు, నైవేధ్యములు, యాజక క్రమము, సున్నతి, విధిరూపకమైన ఆజ్ఞలు తీసివేయబడినవి.

6. ధర్మశాస్త్రం మోషే ద్వారా యూదులకు మాత్రమే ఇవ్వబడినదని బోధంచే ప్రతివాడు అబద్ధబోధకుడే ఎందుకంటే ధర్మశాస్త్రం మనుష్యుడు బ్రతికియున్నంత వరకు అతనిపైప్రభుత్వంచేస్తున్నది.రోమా 7:1, ప్రేమ రీధర్మశాస్త్రమును సంపూర్ణం చేయును. గలతీ 5:14.

7. క్రొత్త నిబంధన క్రైస్తవులకు అని బోధించే ప్రతీవాడు అబద్ధబోధకుడే ఎందుకంటే క్రొత్తనిబంధన ఇశ్రాయేలీయులకు, యూదులకు అని ఉంది, యిర్మియా 31:31, హెబ్రీ 8:8.

8. యూదులతోను, యూదుల పండుగలతోను, యూదుల కాలములతోను సంబంధం లేదని చెప్పే ప్రతీవాడు అబద్ధబోధకుడే ఎందుకంటే యూదులతో అన్యులను అంటుకట్టెను గాని అన్యుల ఆచారములతో యూదులను అంటుకట్టలేదు. (రోమా 11:13-24) యూదులతో ఏకముచేసేను (ఎఫెసీ 2:14) జెకర్యా 8:23.

9. వారంలో ఏరోజైన ఆరాధనకు కూడుకొనవచ్చు. అన్నిరోజులు సమానమే అని బోధించే ప్రతీవాడు అబద్ధబోధకుడే ఎందుకంటే విశ్రాంతి దినము పరిశుద్ధ సమాజపు దినము లేవి : 23:2,3. మత్తయి : 24:20, హెబ్రీ 4:1,9. మిగిలిన దినములు పనిరోజులు నిర్గమ 20:8-11.

10. పస్కా పండుగ లేదని ప్రభురాత్రి భోజనమని ప్రతీ ఆదివారం, నెలలో మొదటి ఆదివారం లేక రెండవ ఆదివారం, ఆరు నెలలకొకసారి రొట్టె, ద్రాక్షారసం పగలు ఇచ్చే ప్రతీవాడు అబద్ధ బోధకుడే ఎందుకంటే పస్కా సంవత్సరమునకు ఒక్కసారే. అది మొదటి నెల 14వ తారీఖు రాత్రి మాత్రమే వస్తుంది. లూకా : 2:41, లూకా : 22:8.

11. గుడ్‌ఫ్రైడే ఆయన మరణదినము ఈస్టర్ సన్‌డే పునరుత్థాన దినమని చెప్పే ప్రతీవాడు అబద్ధబోధకుడే ఎందుకంటే ఆయన పస్కాపశువుగా వధింపబడెను. అది మొదటి నెల 14వ రోజు, యోనా సూచక క్రియ ప్రకారం మూడురాత్రులు మూడుపగళ్ళు భూగర్భములో ఉండి 17వ తారీఖున తిరిగిలేచినాడు మత్తయి : 12:39,40, మత్తయి 28:6.

12. త్రిత్వములోను, యేసు క్రీస్తు నామములోను చిలకరింపు బాప్తీస్మము ఇచ్చే ప్రతీవాడు అబద్ధబోధకుడే ఎందుకంటే ఆది అపొస్తలులు యషువ మెస్సీయ నామమున నీటిలో ముంచి బాప్తిస్మము ఇచ్చినారు. అ॥కార్య 2:38, 8:38. (ఒరిజినల్ హిబ్రూ బైబిల్‌లో చదవండి)


వివరములకు వ్రాయండి సంప్రదించండి :

**A.O.T.L.E**

మలికిపురం - 533 253, ఫోన్ : 08862-227613, సెల్ : 9908831613